షణ్ముఖి
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
RNI : APTEL / 2023 / 89152
1 YEAR HAPPY WORK ANNIVERSARY...
సంపుటి : 2 సంచిక : 24 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 6 డిసెంబర్ 2024 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు
VOLUME : 02 ISSUE : 24 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 6 Decmbar 2024 PAGES : 8 PRICE : 5/-





# పర్యాటకాంధ్ర సాకారం దిశగా 'పవన్' అడుగులు



### ఏపీని టూరిజం హబ్ గా మార్చేందుకు కూటమి ప్రభుత్వ ప్రత్యేక కార్యచరణ
### డిప్యూటీ సీఎం చొరవతో ఇప్పటికే విడుదలైన కేంద్ర నిధులు
### శరవేగమవుతోన్న టెంపుల్, ఎకో, అడ్వెంచర్, హెరిటేజ్ అభివృద్ధి పనులు

**అమరావతి:**

ఏపీ పర్యాటకానికి ఇక ఎలాంటి ఇబ్బందుల్లేవు. టూరిజం హబ్ గా రాష్ట్రాన్ని మార్చాలనేది డిప్యూటీ సీఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ కల కాగా.. దాన్ని సాకారం చేసుకునే దిశగా ఆయన ఎక్కడా రాజీ పడకుండా నిర్మాణాత్మక అడుగులేస్తున్నారు. ఇటీవల పవన్ కళ్యాణ్ ఢిల్లీకి టూర్ వెళ్ళిన క్రమంలో కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర షెకావత్ ను కలవడం... ఆ మరుసటిరోజే కేంద్రం నిధులు విడుదల చేస్తూ ఉత్తర్వులివ్వడం ప్రత్యేక విశేషంగా చెప్పుకోవచ్చు. రాష్ట్ర పర్యాటకాన్ని కొత్త మలుపు తిప్పే అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం 172.34 కోట్ల రూపాయలు కేటాయించింది. పర్యాటక రంగ అభివృద్ధి కోసం మూల ధన పెట్టుబడికి ప్రత్యేక తోడ్పాటు-సాస్కి పథకంలో భాగంగా ఈ నిధులు ఇస్తోంది. ఒక రాష్ట్రానికి 2 ప్రాజెక్టులు చొప్పున నిధులు - మిగతా3లో

# ప్రజల పక్షాన నిలబడాల్సిన సమయం అసన్నమైంది

- ఆరు నెలల్లోనే ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత
- వ్యవసాయ రంగం కుదేలు
- ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రజాప్రతినిధుల సమావేశంలో వైయస్ జగన్ పిలుపు
- ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది
- ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు



**తాడేపల్లి**

కూటమి ప్రభుత్వం ఆరు నెలల కాలంలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటకట్టుకుందని, మనం ప్రజల తరపున నిలబడాల్సిన సమయం వచ్చిందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీ ప్రజాప్రతినిధులకు పిలుపునిచ్చారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా చెందిన పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షులు వైయస్.జగన్ గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నాయకులకు పలు అంశాలపై వైయస్ జగన్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వైయస్.జగన్ ఏమన్నారంటే... ఈ ప్రభుత్వం వచ్చి దాదాపు ఆరునెలలు కావస్తోంది. ఆరునెలల కాలంలోనే ఇంత తీవ్రమైన వ్యతిరేకత వచ్చిన పరిస్థితులు గతంలో ఎప్పుడూ లేదు. తొలిసారిగా - మిగతా3లో

## రైతులకు అండగా కూటమి సర్కార్

### ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు



రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ మంత్రి కే అచ్చెన్నాయుడు చెప్పారు. ప్రకృతి విపత్తులు, తుఫానులతో దెబ్బ తిన్న ధాన్యం కూడా తమ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. వ్యవసాయంపై చర్చకు వచ్చేందుకు ధైర్యం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఉందా? అని ప్రశ్నించారు. గతంలో ధాన్యం సేకరించి, రైతులకు డబ్బు చెల్లించే పరిస్థితి లేదని ఆరోపించారు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం నాశనం చేసిందన్నారు. వ్యవసాయ రంగాన్ని గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు.

# పర్యాటకాంధ్ర సాకారం దిశగా 'పవన్' అడుగులు

-మొదటిపేజీ తరువాయి

మంజూరు చేసిన తొమ్మిది రాష్ట్రాల్లో ఏపీ కూడా ఉంది. తొలి విడతగా 113.75 కోట్లను కేంద్రం విడుదల చేసింది. వీటిలో 75 శాతం ఖర్చు చేసి వినియోగ ధ్రువీకరణ పత్రం ఇచ్చాక మిగిలిన నిధులు కేటాయించనుంది.

**పర్యాటక పరుగులు:**

సాస్కి పథకంలో కేంద్రం ఇచ్చే నిధుల కోసం దేశ వ్యాప్తంగా 28 రాష్ట్రాలు మొదట పోటీ పడ్డాయి. ఎనిమిది రాష్ట్రాలు మధ్యలోనే వెనక్కి వెళ్లాయి. మిగిలిన వాటిలో 11 రాష్ట్రాలకు ఒకటి చొప్పున, 9 రాష్ట్రాలకు 2 చొప్పున ప్రాజెక్టులకు కేంద్రం నిధులు కేటాయించింది. సాస్కి పథకం కోసం అఖండ గోదావరి, గండికోటతో పాటు సూర్యలంక బీచ్‌నూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతిపాదించింది. తొలివిడతగా రూ.113 కోట్లు కేంద్రం మంజూరు చేసింది. దీంతో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల ప్రాధాన్యత మేరకు పనులను సైతం ప్రారంభించే దశలో ప్రభుత్వం ఉంది.

**చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం:**

రాజమహేంద్రవరంలో 127 ఏళ్ల చరిత్ర కలిగిన హేవలాక్ వంతెన పునర్నిర్మాణంతో పాటు పుష్కర ఘాట్ అభివృద్ధి జరగనుంది. ఈ రెండింటినీ అనుసంధానించి 'డైనమిక్ టూరిస్ట్ డెస్టినేషన్ (%ణఎఋఎఅఎ ఎశీబతీఅర్ ణవర్‌అఖ్‌అశీఅ%)'గా తీర్చిదిద్దుతారు. చారిత్రక, సాంస్కృతిక, వినోద కార్యక్రమాలకు ఇది వేదిక కానుంది. హేవలాక్ వంతెనను పునర్నిర్మించి ఆ ప్రాంతంలో గ్లాస్ వంతెనలు, జలపాతాలు, అక్వేరియం టన్నెల్‌లను అభివృద్ధి చేయనున్నారు. పుష్కర ఘాట్‌ను ఆధ్యాత్మిక గమ్యస్థానంగా మార్చనున్నారు. అలాగే చుట్టూ ఉన్న పలు ఆలయాలను అభివృద్ధి చేస్తారు. కడియం నర్సరీ, గోదావరి కాలువ వంటి సాంస్కృతిక, చారిత్రక ప్రదేశాలకు పూర్వ వైభవం తీసుకురానున్నారు.

**పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు :**

ఏపీలో ముఖ్యమైన చారిత్రక, సహజ సిద్ధ ప్రదేశాల్లో ఒకటైన గండికోటను అమెరికాలోని గ్రాండ్ కాన్యన్ తరహాలో మరింత అభివృద్ధి చేయనున్నారు. వారసత్వ పరిరక్షణ, అద్భుత దృశ్యాల కాన్యన్ వద్ద సాహస పర్యాటక అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నారు. గండికోట సందర్శనకు వచ్చే పర్యాటకులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తారు. రెస్టారెంట్, టెంట్ సిటీ ఏర్పాటు,సేవా కేంద్రాలు, యాంఫీ థియేటర్ వంటివి అందుబాటులోకి తీసుకురానున్నారు. పెన్నానదిలో స్కై వాక్, జల క్రీడలు, తీగ వంతెన, పర్వత సైక్లింగ్, క్రూయిజ్‌లో విహారం వంటివి ప్రవేశ పెట్టాలని ప్రతిపాదించారు.

**జనవరిలో పనులు ప్రారంభం :**

రెండు ప్రాజెక్టులకూ త్వరలో టెండర్లు పిలిచి వచ్చే సంవత్సరం జనవరిలో పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఇప్పటికే తెలియజేశారు.

**నూతన టూరిజం పాలసీతో...:**

పర్యాటక రంగంలో ఏపీని దేశంలో అగ్రగామిగా నిలబెట్టాలన్నదే కూటమి ప్రభుత్వ ధ్యేయంగా అడుగులు ముందుకు




పడుతోన్నాయి. పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించిన రాష్ట్రంగా చరిత్రలో ఏపీ పేరు లిఖితం కానుంది. పర్యాటక రంగం ద్వారా ఆర్థిక పురోభివృద్ధి, ఉపాధి కల్పన, సాంస్కృతిక మార్పిడిని పెంపొందించే విధంగా కొత్త టూరిజం పాలసీ తీసుకొచ్చారు. ప్రపంచ, భారతదేశ పర్యాటకులకు ప్రత్యేక పర్యాటక గమ్యస్థానంగా ఏపీని తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వ ఆలోచనగా పెట్టుకుంది. ఇందులో భాగంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇప్పటికే శాఖల మధ్య సమన్వయానికి సంబంధించి టూరిజం, ఎండోమెంట్, ఆర్అండ్ బీ శాఖలతో సమీక్ష చేశారు. పర్యాటక రంగంలో ఒక పర్యాటకుడు పెట్టే ఖర్చును రూ.1,700 నుండి రూ.25,000లకు తీసుకెళ్లేందుకు తగిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని నిర్ణయంచారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్ ల ఏర్పాటుకు నిర్ణయించారు. రాష్ట్రంలో టూరిజం హొటళ్లలో ఉన్న రూమ్ ల సంఖ్యను 3500 నుండి 10,000 కు పెంచబోతున్నారు. పీపీపీ విధానంలో రూ.25000 కోట్ల పెట్టుబడులు తీసుకురానున్నారు.

**యాంకర్ హబ్ ల ఏర్పాటు:**

విశాఖపట్నం, అరకువ్యాలీ, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతి ప్రాంతాల్లో 7 యాంకర్ హబ్ లుగా ఏర్పాటు చేయనున్నారు. అమరావతి – నాగార్జున కొండ, విశాఖపట్నం– తొట్లకొండ ప్రాంతాల్లో బుద్ధిస్ట్ సర్క్యూట్స్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, అష్టాదశ శక్తిపీఠాలు, శైవక్షేత్రాలు తదితర ఆలయాలను కలిపేలా 10 సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. కోస్టల్ టూరిజం సర్క్యూట్ లో భాగంగా వైజాగ్, కాకినాడ, శ్రీకాకుళం, నెల్లూరు, మచిలీపట్నం ప్రాంతాల్లో 5 బీచ్ సర్క్యూట్ లు ఏర్పాటు చేస్తారు. రివర్ టూరిజం సర్క్యూట్, 2 క్రూయిజ్ టూరిజం సర్క్యూట్ లు అభివృద్ధి చేస్తారు. శ్రీకాకుళం– విశాఖపట్నం, ఈస్ట్ గోదావరి– గుంటూరు, కర్నూలు– నెల్లూరులలో ఎకో టూరిజం సర్క్యూట్ లు రానున్నాయి. ప్రఖ్యాత కోటప్పకొండ తిరుణాళ్లకు వచ్చే లక్షలాది మంది పరమశివుని భక్తులు కొత్తపాలెం నుండి కోటప్పకొండ మార్గంలో 8 కిలోమీటర్ల మేర రోడ్డు దెబ్బతిని భక్తులు ఇబ్బంది పడుతున్న విషయాన్న, ఇటీవల అసెంబ్లీ సమావేశాల సమయంలో ఉప ముఖ్యమంత్రి ఏ%భుఋఋఅఋశ్రీఋఅ% దృష్టికి నరసరావుపేట ఎమ్మెల్యే శ్రీ చదలవాడ అరవింద బాబు గారు తీసుకొచ్చి, రోడ్డు మార్గం వేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**రూ.3.90 కోట్లతో కోటప్పకొండ రోడ్డు నిర్మాణ పనులు:**

కోటప్పకొండకు తరలివచ్చే భక్తుల సౌకర్యార్థం డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఫిబ్రవరి 2025 లో కోటప్పకొండ తిరునాళ్ళు మొదలయ్యే నాటికి రోడ్డు పనులు పూర్తవ్వాలని దీనికి సంబంధించి పంచాయతీరాజ్ గ్రాంట్ నిధుల నుండి రూ. 3.90 కోట్ల నిధులకు ఆమోదం తెలిపే ప్రక్రియ మొదలుపెట్టడం జరిగింది. దీని ద్వారా ఈ రోడ్డు పనులు త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు మాత్రమే కాక, కొత్తపాలెం గ్రామ ప్రజలకు మార్కెట్ యార్డ్, పాఠశాల, వైద్యశాలకు ఏ ఇబ్బంది లేకుండా వెళ్లేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది.

# ప్రజల పక్షాన నిలబడాల్సిన సమయం అసన్నమైంది

-మొదటిపేజీ తరువాయి

చూస్తున్నాం. ఇలాంటి నేపథ్యంలో మనమంతా కలిసికట్టుగా ఏం చేయాలని ఆలోచన చేసి ఆ దిశగా అడుగులు ముందుకు వేస్తున్నాం. మన ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి మధ్య తేడా ప్రజలు గమనిస్తున్నారు. ఇవాల్టికి కూడా మన జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు ఏ గ్రామానికైనా, ఏ ఇంటికైనా ఈ మంచి చేశామని చెబుతూ గర్వంగా తలెత్తుకుని వెళ్లగలం. కేవలం వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం మాత్రమే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా అమలు చేసిందని మనం సగర్వంగా చెప్పగలం. మామూలుగా రాజకీయపార్టీలు ఎన్నికల్లో మేనిఫెస్టో అని రంగు, రంగులు కాగితాలు ఇచ్చి దాన్ని ఎన్నికలు అయిపోగానే చెత్తబుట్టలో పడేసే పరిస్థితుల నుంచి...తొలిసారిగా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను మనం తూచ తప్పకుండా అమలు చేశాం. మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్ గా భావిస్తూ... అందులో 99శాతం వాగ్దానాలు అమలు చేశాం. బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడే ఏ పథకం ఏ నెలలో ఇస్తామో ముందుగానే బడ్జెట్ తో పాటు



సంక్షేమ కేలండర్ ను విడుదల చేసి క్రమం తప్పకుండా ఆ నెలలో బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో నేరుగా జమ చేశాం. చరిత్రలో వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే ఇలా జరిగింది. ఆ రకమైన మంచి మనం చేశాం. ఆ రకమైన మంచి చేసినా కూడా ప్రతిపక్షంలో కూర్చోవాల్సి వచ్చింది. అందుకు కారణాలు ఏమైనా వాటిని పక్కనపెడితే... మనకు గత ఎన్నికల్లో 50 శాతం ఓట్ షేర్ వస్తే ఈ సారి 40 శాతం వచ్చింది. వైయస్ జగన్ ప్రతి ఇంటికి పలావు పెట్టాడు. కానీ చంద్రబాబు బిర్యానీ పెడతానన్నాడు కాబట్టి పొరపాటున చేయి అటువైపు పోయింది. తీరా ఇవాల చూస్తే పలావు పోయింది, బిర్యానీ కూడా లేదు అన్న మాట ప్రతి ఇంటిలోనూ వినిపిస్తుంది.

ఆ రోజుల్లో మనం ఏ ఇంటికి పోయినా చిక్కటి చిరునవ్వుతో ఆహ్వానించారు.ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తీవ్రమైన ప్రచారం చేశారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆ ఇంట్లో ఎవరు కనిపించినా...చిన్న పిల్లలు కనిపిస్తే నీకు రూ.15వేలు అని వాళ్ల తల్లులు కనిపిస్తే నీకు రూ.18 వేలు అని, అంతకన్నా పెద్దవాళ్లు వాళ్ల అత్తగారు కనిపిస్తే నీకు రూ.48వేలు అని, ఆ ఇంట్లోంచి ఉద్యోగం చేసే వయస్సున్న పిల్లాడు వస్తే నీకు రూ.36 వేలు అని ఆ ఇంట్లో రైతు కండువా వేసుకుని బయటకు వస్తే నీకు రూ.20వేలు అని చెప్పారు. మనం కుటుంబం మొత్తానికి సహాయం చేస్తుంటే.. టీడీపీ వాళ్లు ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరికీ సాయం చేస్తామని అబద్దాలు చెబుతున్నారని చాలా మంది నాతో కూడా చెప్పారు. కానీ మనం అలా చేయలేదని గుర్తు చేశారు.

# పార్టీల మధ్య గీతం

# తెలంగాణ తల్లి విగ్రహం లొల్లి

**హైదరాబాద్ :** రాష్ట్రానికి అయినా రాష్ట్ర గీతం ఒకటే ఉంటుంది. ఆరాధించే తల్లి కూడా ఒకటే ఉంటుంది. కానీ తెలంగాణకు వచ్చేసరికి సీన్ మారుతోంది. మీ తల్లే మీదే..మా తల్లి మాదే. మీ గీతం మీదే..మా గీతం మాదే అన్నట్లుగా ఉంది పరిస్థితి. ప్రభుత్వం చెప్పిన మాట అపోజిషన్ వినదు. అప్పటి ప్రభుత్వం రూపొందించిన వాటిని ఇప్పటి ప్రభుత్వం ఒప్పుకోదు. దీంతో రాష్ట్రం ఏర్పడిన పదేళ్ల తర్వాత కూడా లొల్లి కంటిన్యూ అవుతోంది. ఇంతకీ రెండు తల్లులు, రెండు రాష్ట్ర గీతాల లొల్లి పతాకస్థాయికి చేరింది తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు అయిపోయింది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర గీతం, తెలంగాణ తల్లి విగ్రహం..రాష్ట్ర చిహ్నం, రిజిస్ట్రేషన్ నెంబర్ ప్లేట్‌పై టీఎస్ అని పెట్టేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మళ్లీ కథ మొదటికి వచ్చింది. అధికారి పార్టీ తెలంగాణ తల్లిని ఓ రూపంలో కొలుస్తుంటే..అపోజిషన్ బీఆర్ఎస్ తాము ముందుగా రూపొందించిన తెలంగాణ తల్లినే ఆరాధిస్తుంది. ఇక రాష్ట్ర గీతం పరిస్థితి కూడా అంతే. జయజయహే తెలంగాణ విషయంలోనూ ఎవరి గీతం వారిదే అన్నట్లు అయిపోయింది సిచ్యువేషన్.మీ బీఆర్ఎస్ తల్లి మీదే, మా కాంగ్రెస్ తల్లి మాదే అన్నట్లుగా మరో తెలంగాణ తల్లి విగ్రహం సిద్దం చేయిస్తున్నారు సీఎం రేవంత్. కేసీఆర్ తయారు చేయించిన తెలంగాణ తల్లి విగ్రహంలో ఆయన కూతురు కల్వకుంట్ల కవిత పోలికలు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి విమర్శించే వారు. తెలంగాణ తల్లి అంటే గడిలో ఉండే రాణీగారు కారని, రాష్ట్రంలో సామాన్య ప్రజలకు ప్రతీకగా ఉండాలంటూ చెప్పుకొచ్చారు. అప్పుడు మాట్లాడినట్లుగానే ఇప్పుడు తెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మారుస్తున్నారు. డిసెంబర్ 9న సెక్రటేరియట్‌లో కొత్త రూపంలో తెలంగాణ తల్లిని ఏర్పాటు చేసేందుకు రెడీ అవుతోంది ప్రభుత్వం. ఇప్పటికే విగ్రహ తయారీ క్లైమాక్స్‌కు చేరుకున్నట్లు తెలుస్తోందితెలంగాణ తల్లి విగ్రహ రూపాన్ని మార్చడంపై బీఆర్ఎస్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేస్తానన్న రేవంత్ వ్యాఖ్యలను ప్రస్తావిస్తున్నారు గులాబీ నేతలు. కేసీఆర్ మీద కోపంతో తెలంగాణ విగ్రహాన్ని మారుస్తున్నారని మండిపడుతున్నారు. కొత్త తెలంగాణ విగ్రహంలో సోనియా గాంధీ రూపం కనిపిస్తోందని విమర్శిస్తోంది బీఆర్ఎస్. ఈ క్రమంలోనే డిసెంబర్ 9న కొత్త రూపంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని పెట్టబోతున్నారు సీఎం రేవంత్. బీఆర్ఎస్ మాత్రం తాము మొదటి నుంచి ఆరాధిస్తున్న తెలంగాణ విగ్రహ రూపాన్నే అదే రోజు మేడ్చల్‌లో ఏర్పాటు చేస్తామంటోంది. ఇలా ఎవరి తల్లి వారిదే అన్నట్లుగా మారిపోయింది పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో రూపొందించి తెలంగాణ తల్లి రూపాన్ని కాంగ్రెస్ సర్కార్ ఒప్పుకోవడం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం డిజైన్ చేస్తున్న కొత్త తెలంగాణ తల్లి రూపాన్ని బీఆర్ఎస్ ఒప్పుకోవడం లేదు.

## నేటి నుంచి గ్రామ సభలు

మొదటిపేజీ తరువాయి

వివరించారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో రోజుకు ఒకసారి సమావేశాలు జరుగుతాయని తెలిపారు. చిన్న గ్రామాల్లో ఒక పూట, పెద్ద గ్రామాల్లో రోజంతా ఈ సభలు నిర్వహించబడతాయని, తహశీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ %ఎ=ా%,మండల సర్వేయర్ వంటి అధికారులు సమావేశాల్లో పాల్గొంటారని తెలిపారు. అవసరమైతే ఇతర శాఖల అధికారులను కూడా పిలుస్తారని తెలిపారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారని వ్యాఖ్యానించారు.

**45 రోజుల్లో..**

గత ప్రభుత్వంలో భూముల అక్రమాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సభల ద్వారా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమన్నారు. ప్రజలు తమ సమస్యల డాక్యుమెంట్లు, ధరకాస్తులు తీసుకురావాలని, రశీదు ఇవ్వబడుతుందని సూచించారు. 45 రోజుల్లో సమస్యల పరిష్కారం ఉంటుందని స్పష్టం చేశారు. సభల అనంతరం రాష్ట్ర స్థాయిలో పర్యవేక్షణ టీం ఏర్పాటు చేసి సమస్యల పరిష్కారం పరిశీలించి నివేదిక అందజేస్తుందని తెలిపారు. గ్రామ స్థాయిలో ప్రజల సమస్యలు పరిష్కరించడమే తమ లక్ష్యమని వివరించారు.

## ఫడ్నవీస్ డైనమిక్ నాయకత్వం మహారాష్ట్ర పురోగతిని కొత్త శిఖరాలవైపు నడిపిస్తుంది

-మొదటిపేజీ తరువాయి

సింగపూర్‌లో చదువుకుంటున్న తన కుమారుడు విద్యాసంస్థ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నందున ముంబై వెళ్లలేకపోతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

**ముంబైకి సీఎం చంద్రబాబు**

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంబై బయలుదేరి వెళ్లారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు. సాయంత్రం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని రాత్రికి ముంబై నుంచి నేరుగా విశాఖపట్నం వెళ్లనున్నారు. రాత్రికి జిల్లా పార్టీ తెలుగుదేశం కార్యాలయంలో చంద్రబాబు బస చేయనున్నారు. రేపు (శుక్రవారం) విశాఖలో జరిగే 'డీప్‌టెక్' సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

**సాయంత్రం 5:30కు ప్రమాణస్వీకారం**

కాగా.. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముంబై ఆజాద్ గ్రౌండ్స్‌లో ప్రమాణస్వీకారోత్సవం జరుగనుంది. సాయంత్రం 5:30 గంటలకు మహారాష్ట్ర కొత్త ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణం చేయనున్నారు. సీఎంగా దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ప్రమాణం చేస్తారు. మహారాష్ట్ర సీఎంగా మూడో సారి దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారం చేస్తారు. 2014 నుంచి 2019 వరకు తొలిసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ పని చేశారు. మహా సర్కార్ ఏర్పాటు కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ సహా ఎన్డీయే ముఖ్య నేతలు హాజరుకానున్నారు. డిసెంబర్ 16 నుంచి నాగ్‌పూర్‌లో మహారాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభంకానున్నాయి. ఈ క్రమంలో డిసెంబర్ 12లోగా మంత్రివర్గ కూర్పును పూర్తిచేసే అవకాశం ఉంది.

## కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ మాజీ ఎంపీ

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ సమక్షంలో చేరిక**

**కాంగ్రెస్ కండువా కప్పుకున్న బీఆర్ఎస్ నేత ఆత్రం సక్కు**

**అదే బాటలో బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు**

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, బీజేపీ మాజీ ఎంపీ సోయం బాపురావు కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమక్షంలో వారు అధికార పార్టీలో చేరారు. ఆత్రం సక్కు 2009, 2019లో ఆసిఫాబాద్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే ఈ రెండు పర్యాయాలు కూడా ఆయన కాంగ్రెస్ పార్టీ నుంచే విజయం సాధించారు. 2018లో కాంగ్రెస్ నుంచి గెలిచి ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. గత లోక్ సభ ఎన్నికల్లో ఆదిలాబాద్ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో ఓడిపోయారు. ఆదిలాబాద్ మాజీ ఎంపీ, బీజేపీ నేత సోయం బాపురావు 2019లో బీజేపీ నుంచి పోటీ చేసి గెలిచారు. 2024లో బీజేపీ గోడం నగేశ్‌కు టిక్కెట్ ఇచ్చింది. ఆయన అప్పటి నుంచే అసంతృప్తితో ఉన్నారు. తాజాగా ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో పార్టీ కార్యాలయంలో వారు కాంగ్రెస్ జెండా కప్పుకున్నారు. మహేశ్ కుమార్ గౌడ్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## రేవంత్ రెడ్డి మీ పాలన మార్పు మార్కు ఇదేనా...



**హైదరాబాద్:** బీఆర్ఎస్ సీనియర్ నేత , మాజీ మంత్రి హరీష్‌రావు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "ఒక ప్రజాప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేసేందుకు వెనుకడుతరు, మళ్ళీ ఉల్టా కేసు బనాయిస్తరు.. ఇదేం విడ్డూరం... ఇదెక్కడి న్యాయం.. ఇదేం ప్రజాస్వామ్యం.. రేవంత్ మీ పాలన మార్పు మార్కు ఇదేనా.. రాజ్యాంగాన్ని కాపాడుదామని రాహుల్ గాంధీ గారు రాజ్యాంగం చేతిలో పట్టుకొని తిరుగుతడు... నువ్వేమో తెలంగాణలో అడుగడుగునా రాజ్యాంగ ఉల్లంఘన చేస్తూనే ఉంటవు... ప్రజల తరుపున పోరాటం చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెడతామంటే అదిరేది లేదు, బెదిరేది లేదు" అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాక్షేత్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని, వెంట పడుతూనే ఉంటామని హరీష్ రావు స్పష్టం చేశారు.

**ఉద్రిక్తత**

మరోవైపు బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిదగ్గర పోలీసుల మోహరించారు. కౌశిక్ రెడ్డిని అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్తత నెలకొంది. పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కల్గించారంటూ కౌశిక్ రెడ్డిపై కేసు నమోదైంది. ఇదిలా ఉండగా మరి కాసేపట్లో కౌశిక్ రెడ్డి నివాసానికి మాజీమంత్రి హరీష్ రావు వెళ్లనున్నారు. ప్రజాప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు నమోదు చేయకుండా.. కౌశిక్ రెడ్డిపై ఉల్టా కేసు పెట్టారంటూ ఆయన మండిపడ్డారు.

**నా ఫోన్ ట్యాప్ చేస్తున్నారు.. కౌశిక్ రెడ్డి**

కాగా కొద్ది నెలలుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఇంటెలిజెన్స్ ఐజీ శివధర్‌రెడ్డి తన మొబైల్ ఫోన్ ట్యాప్ చేస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశికర్‌రెడ్డి ఆరోపించారు. బుధవా రం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం ప్రోద్భలంతో శివధర్‌రెడ్డి తనఫోన్ ట్యాప్ చేసి డ్రగ్స్ కేసులో ఇరికించాలని ప్రయత్నించారన్నారు. తాను కేసు పెట్టేందుకు బంజారాహిల్స్ ఏసీపీకి ఫోన్ చేస్తే రమ్మన్నారని, తనకు చెప్పిన సమయానికి ముందే ఆయన పోలీస్ స్టేషన్ నుంచి వెళ్లిపోయారని చెప్పారు. స్టేషన్‌లో ఉన్న సీఐ తానొక ఎమ్మెల్యే అనే గౌరవం లేకుండా ప్రవర్తించారన్నారు. ఫోన్‌ట్యాపింగ్‌కు సంబంధించి సీఎం, డీజీపీ, ఇంటెలిజెన్స్ ఐజీపైనా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. కాగా, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బుధవారం బంజారాహిల్స్ పోలీసుస్టేషన్ వద్ద హంగామా సృష్టించారు. తన ఫిర్యాదు తీసుకోవాలని స్టేషన్ నుంచి బయటకు వెళుతున్న ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర వాహనాన్ని అడ్డుకోవడమే కాకుండా దుర్భాషలాడారు.

వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 06.12.24
శుక్రవారం

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



## రెవెన్యూ భూ అక్రమాలకు సంబంధించి త్వరలో అరెస్ట్‌లు

- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి - డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 5)

రెవెన్యూ భూ అక్రమాలకు సంబంధించి త్వరలోనే జిల్లాలో అరెస్ట్‌లు జరుగుతాయని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. ఒంగోలులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ (తరువాయి 4లో...)

# అక్రమాలకు పాల్పడిన అధికారులు పై చర్యలు చేపట్టాలి



## రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు
## రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, డిశంబర్ 5)

బాధితులకు న్యాయం, అక్రమాలకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకుని భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి చెప్పారు. ఈ నెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు ఉన్నందున గురువారం మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తాటిపర్తి చంద్రశేఖర్, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణలతో కలిసి జిల్లాలోని పరిస్థితిపై ఆయన ప్రకాశం భవనంలో సమీక్షించారు. అనంతరం విలేకరులతోనూ మాట్లాడారు. "మీకోసం" అర్జీలలో 70-90 శాతం రెవెన్యూ సమస్యలకు సంబంధించినవి వస్తున్నందున వీటికి శాశ్వత పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులను నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వాస్తవానికి ఈ సదస్సులను ఆగష్ట్ లోనే నిర్వహించాలనుకున్నప్పటికీ అధికారుల బదిలీలు, వరదల నేపధ్యంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. చుక్కల భూములు, 22(ఏ) జాబితాలోని భూములపైనా అధికారులు ఈ సందర్భంగా ప్రత్యేకదృష్టి సారిస్తారని ఆయన చెప్పారు. అక్రమ ఫ్రీహోల్డ్ రిజిస్ట్రేషన్లను కూడా ఈ సదస్సుల ద్వారా గుర్తించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పటిష్టమైన "భూ దురాక్రమణ నిరోధక చట్టా"న్ని కూడా రాష్ట్రప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. పారదర్శకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అధికారులు ఇప్పటికే గ్రామాల వారీగా షెడ్యూల్ ఖరారు చేసినందున స్థానికులకు ఆయా అంశాలపై వివిధ ప్రచార సాధనాల ద్వారా అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. ఈ నెల 7వ తేదీన జరిగే "మెగా పేరెంట్-టీచర్ " సమావేశాలలో కూడా ఏయే గ్రామాలలో ఎప్పుడు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారో షెడ్యూల్ను డిస్ప్లే చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకే రెవెన్యూ గ్రామంలో రెండు, మూడు పంచాయతీలు ఉన్నాయని, అలా కాకుండా వాటికి సంబంధించిన రికార్డులను ఆయా పంచాయతీల వారీగా మ్యాపింగ్ చేసే విషయాన్ని కూడా పరిశీలిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా ఈ రెవెన్యూ సదస్సులలో పాల్గొని సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలలో భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలో 826 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని, వీటిల్లో రెవెన్యూ సదస్సుల కోసం తహాశీల్దార్ ఆధ్వర్యంలో ఒక బృందాన్ని, డిప్యూటి తహాశీల్దార్ ఆధ్వర్యంలో మరో బృందాన్ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. అదేవిధంగా జిల్లాస్థాయి అధికారులను మండలాలకు ప్రత్యేక నోడల్ అధికారులుగా నియమించామన్నారు. ఈ రెవెన్యూ సదస్సులలో అర్జీలు ఇచ్చిన ప్రజలకు



అప్పటికప్పుడే రశీదు ఇవ్వడంతోపాటు అదే రోజు ఆ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేలా అధికారులకు శిక్షణ కూడా ఇచ్చామన్నారు. ప్రభుత్వ భూములకు సంబంధించి రికార్డులలో ఉన్న వివరాలను, వాస్తవంగా క్షేత్రస్థాయిలో ఉన్న భూముల పరిస్థితిని పరిశీలించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించామన్నారు. రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక సమస్యలను స్థానికంగానే పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు చక్కటి అవకాశమన్నారు. అసైన్డ్ భూములు వాస్తవ లబ్ధిదారుల అధీనం లోనే ఉన్నాయో లేవో పరిశీలించి అర్హులకు న్యాయం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఇదే స్ఫూర్తితో క్షేత్రస్థాయి అధికారులు కూడా పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ వాస్తవ అసైన్డ్ దారులకు న్యాయం చేయడానికి ఇది చక్కని అవకాశమన్నారు. సత్వర నిర్ణయం తీసుకుని బాధితులకు న్యాయం చేయాల్సి ఉంటుందన్నారు. మార్కాపురంలోని చెన్నకేశవ స్వామి ఆలయ భూములు దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలోపం వలన అక్రమంగా రిజిస్ట్రేషన్ అయ్యాయన్నారు. వీటిపై దృష్టి సారించడంతో పాటు దొంగ పాసు పుస్తకాలు ఇచ్చిన అధికారులపైనా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ గతంలో అవకతవకలకు పాల్పడిన అధికారులను ఈ రెవెన్యూ సదస్సులకు దూరంగా ఉంచాలని సూచించారు. రెవెన్యూ సదస్సులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని, స్థానికంగా ఈ సదస్సులు జరిగే రోజున ఉపాధిహామీ పనులు నిర్వహించకుండా ప్రజలందరూ వీటిల్లో పాల్గొనేలా చూడాలని అన్నారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మాట్లాడుతూ వాస్తవ భూయజమా నులకు, వాస్తవ అసైన్డ్ దారులకు న్యాయం చేసేలా చిత్తశుద్ధితో అధికారులు పనిచేయాలన్నారు. మేయర్ మాట్లాడుతూ ఒంగోలు కార్పొరేషన్ పరిధిలో చాలా ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమ య్యాయన్నారు. ఒకప్పుడు 14 ఎకరాలు ఉన్న ఊరచెరువు నేడు 7 ఎకరాలకు కుంచించుకుపోయిందని చెప్పారు. ఫలితంగా పారిశుధ్య సమస్యలు వస్తున్నాయన్నారు. ఈ విషయాలపై దృష్టి సారించాలని ఆమె సూచించారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ పుల్లలచెరువు మండలం మానేపల్లిలో కొండపోరంబోకు భూముల ఆక్రమణపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు డి క్రాంతికుమార్ (వై.సి.పి.), ఆర్ స్వరూప్ (టి.డి.పి.), బి.రాజశేఖర్(బి.జె.పి), రసూల్ (కాంగ్రెస్), (తరువాయి 4లో...)

## నేటి యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి

రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి
డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)

ప్రపంచ వ్యాప్తంగా నేడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా నేటి యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కోవలసిన అవసరం ఉందనిరాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. గురువారం ఒంగోలులోని దామచర్ల ఆంజనేయులు పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన రీజనల్ పాలీ టెక్ ఫెస్ట్ -2024 కార్యక్రమాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి (తరువాయి 4లో...)




## సింగరాయకొండలో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత

బియ్యపు బస్తాల జప్తు పౌరసరఫరాల గోదాముకి తరలింపు

బియ్యం అక్రమ రవాణా సూత్ర దారులు ఎవరు?

కేసు నమోదు విచారిస్తున్న ఎన్ఫోర్స్మెంట్ అధికారులు



(షణ్ముఖ వెలుగు, కొండపి, డిశంబర్ 5)

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు ఉచితంగా ప్రజా పంపిణీ ద్వారా పంపిణీ చేసే బియ్యం నల్ల బజారుకు తరలిపోతుండగా పౌర సరఫరాల శాఖ నియంత్రణ అధికారులు పట్టుకున్నారు. పౌర సరఫరాల నియంత్రణ విభాగానికి అందిన సమాచారం మేరకు సింగరాయకొండ అధికారులు గురువారం తెల్లవారు ఝామున 16వ నంబర్ జాతీయ రహదారి కేంద్రంగా అదుపులోకి తీసుకుని ప్రజా పంపిణీ బియ్యంతో పాటు వాహనాన్ని. సింగరాయకొండ పోలీస్ స్టేషన్‌కి తరలించారు. గురువారం ఉదయం పౌరసరఫరాల శాఖ అధికారులు జప్తు చేసి పోలీస్ స్టేషన్ లో ఉంచిన వాహనాన్ని దానిలోని బియ్యాన్ని సింగరాయకొండ (తరువాయి 4లో...)

## విద్యుత్‌షాక్‌తో వ్యవసాయ కూలీలు మృతి





(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిశంబర్ 5)

మండలంలోని చిన్నారికట్ల గ్రామ సమీపంలో నిమ్మ తోటలో విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసేందుకు వచ్చిన ఇద్దరు వ్యవసాయ కూలీలు కరెంట్ షాక్‌తో మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే వీరిద్దరూ యర్రగొండ పాలెం నియోజకవర్గం పెద్దారవీడు గ్రామానికి చెందిన సంకుల రంగారావు(30), ఒంటేరు నాగరాజు (31)గా గుర్తించారు. విద్యుత్తు లైన్లు లాగేందుకు కూలీ కోసం వచ్చి కింద భూమ్మీద పడి ఉన్న విద్యుత్ తీగను గమనించక దాని పై కాలు వేయడంతో విద్యుత్ షాక్ తగిలి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను పొదిలి ప్రభుత్వా ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన డాక్టర్లు చనిపోయినట్లు ధృవీకరించారు. పంచనామా నిమిత్తం మృతదేహాలను పొదిలి ప్రభుత్వ వైద్యశాలలో ఉంచారు. విషయం తెలిసిన మృతుల బంధువులు పెద్ద ఎత్తున వైద్యశాల వద్దకు చేరుకున్నారు.

## "ఛీ" ఆర్టీసీ బస్టాండ్

అనేలా తయారైన పుల్లలచెరువు బస్టాండ్

ప్రజా మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక అవస్థలు

కనీస వసతులు కరువు

మహిళల ఇబ్బందులను గుర్తించేది ఎవరు

ఆదాయం పైనే ఆశ, సౌకర్యాల కల్పన ఎక్కడ




(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 5)

ఆర్టీసీ ప్రయాణం శుభప్రదం.. సుఖవంతం ఇదీ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నినాదం. కానీ పుల్లలచెరువు ఆర్టీసీ బస్టాండ్ లోకి అడుగుపెడితే మాత్రం ప్రయాణికులకు నరకం తప్పట్లేదు, ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు వసతులు సరిగా ఉండవు. కూర్చునేందుకు బెంచీలు సరిగా ఉండవు. ఫ్యాన్లు అసలే లేవు. మంచినీటి సదుపాయం అసలే కానరాదు. పారిశుధ్యం అధ్వానం. ఫలితంగా అడుగుపెడితే ఇబ్బందులే అంటూ మహిళ ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు.పుల్లలచెరువు మండల కేంద్రములోని ఆర్టీసి బస్టాండ్ లో మహిళ ప్రయాణికుల ఇబ్బంది పడుతున్నా పట్టి పట్టనట్టు వ్యవహరిస్తుంది ఆర్టీసి యాజమాన్యం. పుల్లలచెరువు మండలంలో దాదాపు 36 గ్రామాల ప్రజలు ఆర్టీసి బస్సు ప్రయాణం చేస్తూ పుల్లలచెరువు మండల కేంద్రానికి వస్తూ ఉంటారు. వీరిలో మహిళలు, విద్యార్థినిలు అధికం.చుట్టూ ప్రక్కల నుంచి వచ్చిన మహిళలు టాయిలెట్, మల విసర్జన కి పోవాలంటే నరక యాతన పడుతున్నారు. ఒకే పక్క,ఒకేసారి మగవారు,ఆడవారు పోవడడం మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నామని వాపోతున్నారు. మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడండి. మారుమూల గ్రామాలలో సైతం ఇంటింటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సర్కారు నిధులు ఖర్చు చేస్తుంది. కానీ ఆర్టీసీ అధికారులు (తరువాయి 4లో...)

# అక్రమాలకు పాల్పడిన అధికారులు పై చర్యలు చేపట్టాలి



సుదర్శనరావు (ఆప్), టి.వెంకటస్వామి (బి.ఎస్.పి), పలు రైతు సంఘాల నాయకులు, ఎన్.జి.వోల ప్రతినిధులు మాట్లాడుతూ బలహీన వర్గాలకు ప్రభుత్వం కేటాయించిన అసైన్డ్ భూముల ఆక్రమణలపైనా, శ్మశాన స్థలాల ఆక్రమణలపైనా దృష్టిసారించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్‌డిఓ లక్ష్మీ ప్రసన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# నేటి యువత వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి





జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీజనల్ పాలీ టెక్ ఫెస్ట్ -2024 కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు సృజనాత్మకతతో ఆలోచనలకు అనుగుణం వివిధ ప్రాజెక్ట్ లను ఆచరణ రూపంలోకి తీసుకురావడం, ఎంతో సంతోషదాయకమన్నారు.జిల్లాలో విద్యా రంగానికి, ఈ కళాశాల స్థాపనకు మాజీమంత్రి కీ.శే. దామచర్ల ఆంజనేయులు కృషి ఎనలేనిదన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా టెక్నాలజీ లేని రంగం లేదని, నేడు సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ శాఖకు సాంకేతికతను జోడించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన అని అన్నారు. నేడు వ్యవసాయ రంగంలో కూడా సాంకేతికతను అబివృద్ధి పరచి డ్రోన్ ల సహాయంతో పురుగు మందులను వాడకం, వరదలు, తుఫాన్ సమయాల్లో పంట నష్టం వివరాలను సేకరించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ప్రతి నియోజక వర్గంలో పరిశ్రమ ఉండాలన్నది రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన అని అన్నారు. పరిశ్రమలు వస్తే ఉపాధి రంగాల్లో మంచి అవకాశాలు వస్తాయని మంత్రి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామిక రంగంతో పాటు దానికి అనుగుణంగా విద్యా రంగాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నట్లు మంత్రి అన్నారు. స్వయం ఉపాధి కల్పించే విద్య పాలిటెక్నిక్ విద్య అని మంత్రి అన్నారు. నేడు సమాజానికి, ప్రజలకు ఉపయోగపడేలా స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంతో ప్రతి విద్యార్థి మంచి ప్రాజెక్ట్స్ రూపకల్పనకు కృషి చేయాలన్నారు. స్వయం ఉపాధి కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కళాశాలలో వర్క్ షాప్ కు నూతన భవనం కావాలని ప్రిన్సిపాల్ కోరడం జరిగిందని, దానికి సంబంధించి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ కళాశాలలో కొన్ని కోర్సులు కావాలని కోరడం జరిగిందని, తప్పని సరిగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి ఈ కళాశాలలో అదనం కోర్సుల మంజురుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లా లోని చాల ప్రాంతాల నుండి విద్యార్థులు విద్య కోసం జిల్లా కేంద్రానికి రావడం జరుగుచున్నదని, వారికి వసతి కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఈ కళాశాల ఆవరణలోనే ఒక పోస్ట్ మెట్రిక్ కళాశాలకు స్థలం కేటాయించడం, ఈ విద్యా సంవత్సరంలోనే 9 కోట్ల రూపాయలతో కళాశాల నూతన భవన నిర్మాణానికి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థి దశ నుండే వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించు కుంటూ ముందుకు వెళ్లాలని ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులకు సూచించారు. ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్ ను దృష్టిలో వుంచుకొని మంచి వాతావరణంలో కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకొనే విద్యార్థులకు అవసరమైన నాణ్యమైన విద్య, నాణ్యమైన భోజన వసతులు, మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను, పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు.ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, నేటి యువత జీవితాన్ని ఛాలెంజిగా తీసుకొని నిర్దిష్టమైన లక్ష్యంతో తన నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ జీవితంలో ముందుకు వెళ్లాలన్నారు. నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధ్యాన్యత ఇస్తున్నదన్నారు.

విదేశీ విద్యకు కుడా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. కాలాన్ని వృధా చేసుకోకుండా భవిష్యత్ కోసం నిర్దిష్టమైన లక్ష్యంతో లక్ష్య సాధనకు ముందుకు వెళ్లాలన్నారు. అనంతరం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఎపి మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యనారాయణ, నగర మేయర్ గంగాడ సుజాతలతో కలసి విద్యార్థులు రూపొందించిన వివిధ ప్రాజెక్ట్సను తిలకించారు.

ఈ కార్యక్రమంలో సాంకేతిక విద్యాశాఖ జెడి పద్మారావు, ప్రిన్సిపాల్ పివిఎల్ఎన్ శివ ప్రసాద్, కార్పొరేటర్ సురేష్ బాబు, వివిధ కళాశాలల అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# "ఛీ" ఆర్టీసీ బస్టాండ్



పట్టించుకోకపోవడం వల్ల ఆయా సందర్భాల్లో మండల కేంద్రంలో బస్టాండ్ లో ప్రజలు కనీస వసతులు లేక నరకయాతన పడుతున్నారు. బస్టాండ్ లో మౌలిక వసతులు కల్పించి మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని మహిళా ప్రజలు కోరుతున్నారు. మూత్ర విసర్జన మరుగుదొడ్లకు తాళాలు.పుల్లలచెరువు బస్టాండ్‌లో బస్సుల కోసం వేచిఉండాల్సిన సమయంలో ప్రయాణికులకు లఘుశంక కలిగితే మూత్ర విసర్జనకు ఎక్కడా చోటు కనిపించదు. ఉచిత మూత్ర శాల ఒక మూల ఉంటుంది. అందులోనూ మహిళల గదికి ఎప్పుడు చూసినా తాళం వేసే ఉంటుంది.బస్టాండు ప్రాంతాల్లో ఉన్న మరుగుదొడ్లు ఆర్టీసి డిపో మేనేజర్ పరిధిలో ఉండాల్సి ఉంటుంది.కానీ ఓ వ్యక్తి వాటికి తాళాలు వేసి పెత్తనం చెలాయిస్తూ ఉన్నాడు. ఆ మరుగుదొడ్డిలకు, మూత్ర విసర్జనకు రుసుం వసూలు చేయకూడదు కానీ అక్కడ ఒక వ్యక్తి కూర్చుని డబ్బులు చెల్లిస్తే గానీ తాళాలు తీసి లోనికి పోనియ్యను అని అంటున్నాడు సదరు వ్యక్తి.దీంతో మహిళలు అవస్థలు వర్ణనాతీతంగా మారాయని వాపోతున్నారు.

**టీవీ ఏర్పాటు చేస్తే బాగుంటుంది**

అనుకున్న సమయానికి బస్సులు రావడం లేట్ అయినప్పుడు అక్కడ ఉండే ప్రయాణికులు ,విద్యార్థిని ,విద్యార్థులు బస్టాండ్ ఆవరణలో అటు ఇటు తిరుగుతూ ఉంటారు. అదే టీవీ కూడా ఉంటే కొంత సమయం కాలక్షేపం చేసినట్లు ఉంటుందని ప్రయాణికులు భావిస్తున్నారు. ఆర్టీసీ వారు కాకపోయినా పెద్ద మనసు ఉన్న(సమాజానికి ఏదైనా మంచి చేయాలి అనే భావన ఉన్న ) ఎవరైనా స్పందించి టి వి చేస్తే బాగుంటుంది అని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

# రెవెన్యూ భూ అక్రమాలకు సంబంధించి త్వరలో అరెస్ట్‌లు

దొంగే..దొంగ అన్న చందంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీరు ఉందని ఆయన ఎద్దేవా చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్, వసతి దీవెన బకాయిలపై ఆయన స్పందిస్తూ వారు పెట్టి పోయిన 3వేల కోట్ల రూపాయలను తాము చెల్లించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఫీజు బకాయిలను కారణంగా చూపి ఏ ఒక్క విద్యార్థిని పరీక్షలు రాయకుండా ఆపవద్దని కలెక్టర్లు అన్ని కళాశాలలకు ఆదేశాలు ఇచ్చారన్నారు. విద్యుత్ బకాయిల అంశంపై మంత్రి మాట్లాడుతూ, వారు చేసుకున్న ఒప్పందాల ఫలితమే ఇది అన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని దీనికి సంబంధించి త్వరలో జిల్లాలో అరెస్ట్ లు కూడా జరుగుతాయన్నారు. ఫ్రీ హోల్డ్ పేరిట ఆక్రమణలు, ఒకే వ్యక్తి వివిధ ఆధార్ కార్డులతో భూముల ఆక్రమణ వంటి పలు అంశాలను గుర్తించడం జరిగిందన్నారు.

# సింగరాయకొండలో భారీగా పిడిఎస్ బియ్యం పట్టివేత



ఎం ఎల్ ఎస్ పాయింట్ కి తరలించి బియ్యాన్ని గోదాములో ఉంచారు. కాకినాడ కేంద్రంగా దేశ సరిహద్దులు దాటుతున్న ప్రజా పంపిణీ బియ్యం సంఘటన సంచలనం సృష్టించిన సందర్భం లో భారీ గా ప్రజా పంపిణీ బియ్యం పట్టుబడడంతో సర్వత్ర చర్చ జరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యం నల్ల బజారుకు తరలి వెళ్ళడం విమర్శలకు దారి తీస్తుంది.రెవెన్యూ అధికారులు, పౌర సరఫరాల శాఖ, ప్రజా పంపిణీ బియ్యం నియంత్రణ విభాగం,విజిలెన్స్ విభాగం చేపట్టే చర్యలు ప్రజా పంపిణీ బియ్యం అక్రమ రవాణాని నియంత్రించ లేక పోవడం పై ప్రజలు చర్చించుకుంటున్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ బియ్యం నల్ల బజారుకు తరలి పోవడాన్ని నియంత్రించే వ్యవస్థ ఎంత పకడ్బందీ గా అమలు చేస్తుందో సింగరాయకొండలో నియంత్రణ విభాగం అధికారులు జప్తు చేసిన బియ్యం అద్దం పడుతుంది. జిల్లా యంత్రాంగం దీని పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద ప్రజలకు పంపిణీ చేసే బియ్యం నల్ల బజారుకు దారి మళ్ళకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





# కందులాపురం సెంటర్‌లో రోడ్డు ప్రమాదం వ్యక్తికి గాయాలు



**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 5)**

కంభం పట్టణంలోని స్థానిక సినిమా హాల్ సెంటర్ వద్ద గురువారం రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అనంతపూర్ టు అమరావతి జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాన్ని సిమెంటు లోడుతో వస్తున్న లారీ ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి గాయపడిన వ్యక్తిని పోలీసుల సహాయంతో కంభం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పోలీసుల వివరాల ప్రకారం గాయపడిన వ్యక్తి కంభం పట్టణంలోని అర్బన్ కాలనీలో నివాసం ఉంటున్న దస్తగిరి (48సంవత్సరాల వయస్సు)గా గుర్తించారు. దస్తగిరి ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేసుకుంటూ జీవనం సాగించేవాడని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రీవారి ఆస్థానం

శాస్త్రోక్తంగా శ్రవణా నక్షత్ర పూజలు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)**

శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం.. చతుర్వేద పారాయణ.. విష్ణు సహస్ర నామ పారాయణ జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్య నిర్వహణ ధర్మకర్త సి వి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి తదితరులు పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# డిసెంబర్ 6, 7 తేదీల్లో తిరుపతి, నెల్లూరు జిల్లాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటన



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)**

ఈ నెల 6న శుక్రవారం ఉదయం 11 గంటలకు..తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం వెంకటగిరి మండల కేంద్రంలో నూతన మండల ప్రజాపరిషత్ కార్యాలయ భవనాలను స్థానిక ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణతో కలిసి ప్రారంభిస్తారు. 7.12.2024 శనివారం ఉదయం 11.00 గంటలకు ఆత్మకూరు నందు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించే తల్లితండ్రుల, ఉపాధ్యాయుల సమ్మేళనం..మహా సమావేశం కార్యక్రమంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిఆనం రామనారాయణ రెడ్డి పాల్గొంటారని మంత్రి కార్యాలయ సిబ్బంది ఓ ప్రకటనలో తెలిపారు.

## పమిడి రంగయ్య పెద్దకర్మ కార్యక్రమంలో ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

**(షణ్ముఖ వెలుగు, టంగుటూరు, డిశంబర్ 5)**

టంగుటూరు మండలం పొందూరు గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు పమిడి రంగయ్య పెద్దకర్మ కార్యక్రమంలో ఏపీ మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యపాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.




# ఒంగోలులో వైభవంగా ఊటుకూరి వారి రిసెప్షన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)

ఒంగోలు పట్టణంలోని మంగమూరు రోడ్డులో గల శంకర నారాయణ కళ్యాణ మండపం నందు ఆదివారం నాడు ఊటుకూరి వారి రిసెప్షన్ వైభవంగా జరిగింది. ఈ రిసెప్షన్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అఖిల గాండ్ల తెలికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గ్రోసు సుబ్బారావు, పొదిలి యూనిట్ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకట కృష్ణారావు ముఖ్య అతిథులుగా హాజరై వదువు ఊటుకూరి ప్రసాదు సునీత గారి ఏకైక పుత్రిక శ్వేత, వరుడు జి పాలెం సుదర్శన్ మాధవి లత గారి జ్యేష్ఠ పుత్రుడు చేతన్ ల వివాహ రిసెప్షన్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు తంగేళ్ల నాగభూషణం, చిట్టెంశెట్టి వెంకట సుబ్బారావు,యూత్ కన్వీనర్ బోయిళ్ళ రోషన్ బాబు, ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు తిరుపతి హరిగోపాల్, తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసులు (నూతలపాడు) జిల్లా కోశాధికారి హనుమంతరావు, రావిపాడు సర్పంచ్ పెద్ద కోటేశ్వరరావు, పొదిలి యూనిట్ ఉపాధ్యక్షులు మరియు టిడిపి నాయకులు వరికుంట్ల వెంకటేశ్వర్లు (సరైనోడు),చాకిరాల శేషగిరి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరుల తల్లిదండ్రులు రిసెప్షన్ కు హాజరై వధూవరులను ఆశీర్వదించిన బంధు మిత్రులకు పెద్దలందరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లిన పీఎస్ఎల్వీ సీ 59




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి పీఎస్ఎల్వీ-సీ59 వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. గురువారం సాయంత్రం సాయంత్రం 4.04 గంటలకు వాహకనౌక నిప్పులు చిమ్ముతూ దూసుకెళ్లింది. ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)కు చెందిన ప్రోబా-3తో పాటు మరికొన్ని చిన్న ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ ద్వారా భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ప్రయోగించింది. ప్రోబా-3లో రెండు ఉపగ్రహాలు ఉంటాయి. వీటి బరువు 550 కిలోలు. సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాపై పరిశోధనలు చేయడం ఈ ప్రాజెక్టు ఉద్దేశం. ఇందుకోసం అవి పరస్పరం సమన్వయంతో ఒక క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరిస్తాయి. ఈ తరహా ప్రయోగాన్ని చేపట్టడం ప్రపంచంలోనే ఇది మొదటిసారని ఈఎస్ఏ తెలిపింది.

# బెల్లం ఊట ధ్వంసం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 5)

కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయి తయారు చేస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు పెద్దారవీడు ఎస్ఐ పి అనిల్‌కుమార్ తన సిబ్బంది, ఎస్బి హెడ్ కానిస్టేబుల్ మాల్యాద్రితో కలిసి దాడి చేశారు. ఈ దాడిలో కలనూతల గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో నాటు సారాయికి ఉపయోగించే సుమారు 600 లీటర్ల బెల్లం ఊటను పట్టుకుని ధ్వంసం చేశారు.

# నేటి నుంచి మండలంలో రెవెన్యూ సదస్సులు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిశంబర్ 5)

శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ ఎంవి కృష్ణారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సు నందు గ్రామాల్లోని రెవెన్యూ కు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కావున గ్రామాల్లోని ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూకు సంబంధించిన సమస్యలను తెలియజేయాలన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# మట్టిలో మాణిక్యాలు మా "ఏ.కే.యూ" క్రీడాకారులు

## ఏకేయూ విసి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు పతక విజేత మహేష్‌కు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)


మట్టిలో మాణిక్యాలు మా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ క్రీడాకారులని ఏ.కే.యూ ఉప కులపతి ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. గురువారం సాయంత్రం యూనివర్శిటీ సెమినార్ హాల్లో జరిగిన సన్మాన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ఏ.కే.యూ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వి.సి. ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ క్రీడాకారులకు పుట్టినిల్లు అయిన ఉమ్మడి ప్రకాశం జిల్లాలో నూతనంగా ఏర్పడిన ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పరిధిలో మారుమూల ప్రాంతంలో ఉన్న బెల్లంకొండ డిగ్రీ కళాశాల విద్యార్థి మహేష్ సౌత్, వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో కాంస్య పతకం సాధించడం పట్ల ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ లో అందుబాటులో ఉన్న వనరులను విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్‌లో ఇంకా అనేక పతకాలను జాతీయ స్థాయిలో సాధించాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీకి చెందిన క్రీడాకారులు ప్రతి సంవత్సరం ఇటువంటి పతకాలను అధిక సంఖ్యలో సాధించాలని ఆయన ఏ.కే.యూ. క్రీడాకారులకు సూచించారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ పేర్నమిట్ట ప్రాంగణం నందు క్రీడా ప్రాంగణాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఏ.కే.యూ. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతానికి చెందిన మహేష్ తనకు క్రీడల్లో ఉన్న ఆసక్తి ద్వారా కోచ్ అత్యుత్తమ, నాణ్యమైన శిక్షణ ద్వారా కాంస్య పతకం సాధించడం జరిగిందని, భవిష్యత్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం ద్వారా ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రతిష్ఠను మరింతగా పెంపొందించాలని సూచించారు. ఈ సందర్భంగా పతక విజేత మహేష్ ను ఆయన హృదయ పూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజమోహన్ రావు,వెయిట్ లిఫ్టింగ్ కోచ్ డాక్టర్ శేషగిరి రావు,బెల్లంకొండ విద్యా సంస్థల అధినేత మద్దుల శ్రీనివాసరావు తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇటీవల ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నందు జరిగిన సౌత్,వెస్ట్ జోన్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలలో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున పాల్గొని కాంస్య పతకం సాధించిన ఎన్.మహేష్ ను వి.సి, రిజిస్ట్రార్






తదితరుల ఆద్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెల్లంకొండ విద్యా సంస్థల అధినేత శ్రీనివాస్, వెయిట్ లిఫ్టింగ్ కోచ్ డాక్టర్ శేషగిరి రావు, పతక విజేత మహేష్ మేనమామ నాగరాజు తదితరులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.హరిబాబు, యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.రాజ మోహన్ రావు, బెల్లంకొండ విద్యా సంస్థల అధినేత ఎం.శ్రీనివాసులు, ఏ.కే.యూ ఐ.యూ.టి సెలక్షన్ కమిటీ సభ్యులు గంటా సాయి సురేష్ తో బాటు బోధన, బోధనేతర సిబ్బంది ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కాంస్య పతక విజేతగా నిలిచిన చిరంజీవి ఎన్.వెంకట మహేష్ ను హృదయ పూర్వకంగా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అధ్యాపకులు అడపాల. వెంకటేశ్వర్లు వందన సమర్పణతో కార్యక్రమం విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిసింది.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, డిశంబర్ 5)

భూ సమస్యలు పరిష్కరించే నిమిత్తం ఏర్పాటు చేయనున్న రెవెన్యూ సదస్సులను డిసెంబర్ 6వ తేదీ నుండి ప్రారంభిస్తున్నట్లు సూళ్లూరుపేట తాసిల్దార్ ఎస్ వి నరసింహారావు తెలిపారు. తాసిల్దార్ నరసింహారావు మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించే నిమిత్తం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని ఆదేశించగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా డిసెంబర్ 6వ తేదీ నుంచి జనవరి 8 తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని భూ సమస్యలపై పరిష్కారం లభించే దిశగా ఈ రెవెన్యూ సదస్సులు ఉంటాయని తెలిపారు. డిసెంబర్ 6 పడమటి కండ్రిగ, వట్ర పాలెం నూకల పాలెం, 7 సూళ్లూరు, కృష్ణారెడ్డి తాగేలి,9 ఎర్రబాలెం పందలగుంట కసారెడ్డిపాలెం , సూళ్లూరు, 10 వెలగల పొన్నూరు, సుద్దమడుగు తాగేలి, 11 మంగానెల్లూరు అచ్చకట్ల, 12 సుగుపల్లి, 13 మంగళంపాడు, 16 ఇలుపూరు, కొన్నెంబట్టు, 17 కోటపోలూరు, 18 నాదెండ్ల వారి కండ్రిగ, సర్వారెడ్డి కండ్రిక, 19 ఉగ్గ మూడి, 20 ధామానెల్లూరు రామచంద్రగుంట, 21 మతకామూడి, 23 ఆబాక, 24 కొమ్మినేనిపల్లి, 26 గోపాల్ రెడ్డి పాలెం, 27 జంగాలపల్లి, 28 సామంత మల్లాం, 30 మన్నే ముతేరి,దేగలపాలెం, 31దావాదిగుంట, కేసీయన్ గుంట, 02 కుదిరి, కుదిరి తిప్పకండిగా, 03 అట్టకాని తిప్ప, కొరిడి, 04 దామరాయ, 06 పంట్రంగం , 07 కడపట్రా , 08 మన్నారుపోలూరు, జువ్విచెల్లిక గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ తెలిపారు.

# కొండ్రెడ్డి దశరథరామిరెడ్డికి ఘన నివాళి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

నెల్లూరు విజయడెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తండ్రి కొండ్రెడ్డి దశరథరామిరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని గురువారం అల్లూరు మండలం నార్త్ మోపూరులో వారి నివాసంలో వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి దశరథ రామిరెడ్డి చిత్రపటానికి ఆయన కుమారుడు నెల్లూరు విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పలువురు నార్త్ మోపూరు గ్రామస్తులు పాల్గొని దశరథరామిరెడ్డికి నివాళులర్పించారు.




# మామిడి పంటపై శిక్షణ కార్యక్రమం



## ఉద్యాన అధికారి బి జ్యోతి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, డిశంబర్ 5)

మండల కేంద్రమైన ఉలవపాడు రైతు సేవా కేంద్రం2లో గురువారం ఉద్యాన అధికారి బి. జ్యోతి ఆధ్వర్యంలో మామిడి పంటపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ మామిడి పంటలో ఫంగాల్ తుఫాను వలన కురిసిన అధిక వర్షపాతానికి తీసుకోవలసిన చర్యలు గురించి వివరించారు. మామిడి తోటల్లో నీళ్లు నిలువ లేకుండా చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో తేమ శాతం అధికంగా ఉండడం వలన మ్యాంగో క్యాటర్ పిల్లర్స్( గొంగిలీ పురుగులు) ఉధృతి అధికమై నష్టం నష్టం చేకూరుతుంది. ఈ గొంగళి పురుగులు దారాలు వలె చెట్టు కొమ్మలపై నుండి కిందకు వ్రేలాడుతాయి, పువ్వు మొగ్గ వచ్చిన తోటల్లో కూడా నష్ట నివారణ చేస్తాయి. నివృతి కోసం- ఇమా మెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రామ్స్ పర్ లీటర్ క్లోర్ పైరీఫాస్ 50% ఈసీ-1ఎంఎల్‌పర్ లీటర్‌వేప నూనె (1000 పీపీఎం) 2-3 ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలి. ఈ తేమ వాతావరణం వలన,రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం వలన మామిడిలో బూడిద తెగులు వచ్చే అవకాశం ఉంది కనుక పొటాషియం బై కార్బోనేట్ 5జీఎం, లీటర్ నీటికి పిచికారి చేసుకోవడం వలన రెసిస్టెన్స్ వస్తుంది. మామిడిలో డిసెంబర్ రెండవ,మూడో వారం నుండి పూత మొదలయ్యే అవకాశం ఉన్నందున మూడో వారంలో లేదా పూమొగ్గ దశలో తేనమంచు పురుగు నివారణకు థయోమిదాక్సిన్ 0.5-1గ్రా లీటర్, వేప నూనె(3ఎంఎల్×5ఎంఎల్) కలిపి పిచ్చకారి చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వై.బాలచందర్ ఎస్పిఓ పాల్గొని రైతురు దగ్గర వాళ్ళ ఎఫ్‌పీవోతరపున మునగా ఆకును సపోటాను సోలార్ డ్రయింగ్ ద్వారా పంటను కొనుగోలు చేస్తామని సూచించారు. వాటి యొక్క ఉపయోగాలు వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో ఏఐసీ ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధి వెంకటరావు మాట్లాడుతూ మామిడి పంట బీమా రూ.2,250 ఒక ఎకరానికి కట్టుకున్న ఎడల రైతులకు వాతావరణం లో మార్పుల వలన కలిగే నష్టానికి ఇన్సూరెన్స్ రూ.45,000 వరకు కవర్ అవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి బి జ్యోతి, ఉద్యాన సహాయకులు కె శ్రీనివాసులు, రైతులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో 7న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

## జిల్లాలో 2604 పాఠశాలలలో పేరెంట్ -టీచర్ మీటింగ్ అన్ని ఏర్పాట్లు పూర్తి

## బడి పిల్లల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా హాజరుకావాలి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)**

తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశంనకు జిల్లా లోని బడి పిల్లల తల్లిదండ్రులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ పిలుపునిచ్చారు.డిసెంబర్ 7 న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరగనున్న సందర్భంగా గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఆనంద్ పాత్రికేయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా తో మాట్లాడుతూ శనివారం జిల్లాలోని 2604 పాఠశాలల్లోజరగబోవు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌ను పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. పిల్లల బంగారు భవిష్యత్తు కోసం,నాణ్యతతో కూడిన చదువుల కోసం ఈ సమావేశాలు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు. అభ్యాసన వ్యవస్థలో తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశాలు ముఖ్యమైన భాగమని, పిల్లలకు గల బలాలు, బలహీనతలపై చర్చించుకోవడానికి, తద్వారా వారి ఎదుగుదలకు ఉపయోగ పడుతాయన్నారు. అంతేగాక పాఠశాలల అవసరాలను తల్లిదండ్రుల కోణంలో గుర్తించటానికి అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలోని జనాభాలో దాదాపు ఐదవ వంతు మంది హాజరయ్యే ఈ సమావేశాలకు అందుకు తగ్గట్టుగా అన్ని ఏర్పాట్లు చేసామన్నారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులు వివిధ పాఠశాలలకు హాజరవుతారన్నారు. ఉదయం నుండి మధ్యాహ్నం వరకు ఒక షెడ్యూల్ ప్రకారం వివిధ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఇందుకోసం ఇప్పటికే అన్ని పాఠశాలల్లో వివిధ కమిటీలను నియమించామన్నారు. ప్రతి విద్యార్థి తన స్వదస్తూరితో వారి తల్లిదండ్రులను ఆహ్వానిస్తూ వినూత్నంగా ఆహ్వాన పత్రికలు తయారుచేసి అందజేశారన్నారు. అలాగే ఉపాధ్యాయులు ఎస్ఎంఎస్ లు, మొబైల్ ద్వారా ఆయా తల్లిదండ్రులను హాజరు కావలసిందిగా ఆహ్వానించారన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలకు జిల్లాస్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు హాజరవుతారన్నారు. అలాగే తల్లులకు ముగ్గుల పోటీలు, తండ్రులకు టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహిస్తామన్నారు. పిల్లలకు పెర్ఫార్మెన్స్ కార్డ్స్ అందజేస్తామన్నారు. అదేవిధంగా గుర్తించిన 42 పాఠశాలల్లో ఆరోగ్య పరీక్షలు కూడా నిర్వహించి హెల్త్ కార్డ్స్ అందజేస్తామన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు పూర్తయినందున వారి ఆధ్వర్యంలోనే చర్చలు, సమావేశాలు నిర్వహిస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు, పాఠశాల అభివృద్ధి లక్ష్యంగా జరుగుతున్న ఈ సమావేశాలకు తల్లిదండ్రులు తప్పనిసరిగా రావాలని ,మీ పిల్లల కోసం ఒకరోజు కేటాయించాలని కోరారు. ప్రతిరోజు పిల్లలకు అందించే మధ్యాహ్న భోజనాన్ని ఆరోజు వారి తల్లిదండ్రులు కూడా అందిస్తామని, అందరితో సహపంక్తి భోజనాలతో సమావేశాలు ముగుస్తాయన్నారు. జిల్లాలో పెద్ద ఎత్తున నిర్వహించే ఈ సమావేశాలకు ప్రత్యేకంగా కలెక్టరేట్లో వివిధ శాఖల సిబ్బందితో ఆరోజు ఉదయం 6 నుండి సాయంత్రం 6 వరకు పనిచేసే విధంగా ప్రత్యేక కంట్రోల్ రూమ్ సైతం ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం 48 లక్షలు కేటాయించామన్నారు.ప్రతి మండలానికి ఒక స్పెషల్ ఆఫీసర్ ను నియమించామన్నారు.




### రాబోయే రెండు రోజులు ప్రజలెవరూ పెన్నా నదిలోకి వెళ్ళవద్దు

సోమశిల ప్రాజెక్టు నీటి నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నామని, ప్రస్తుతానికి ఎటువంటి ప్రమాదం లేదన్నారు. అయితే పెన్నా నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రాబోయే 48 గంటల వరకు పెన్నా పరిసర ప్రాంతాల ప్రజలు నదిలోకి దిగవద్దని సూచించారు. జిల్లాలో వర్షాలు తగ్గుముఖం పెట్టాయని, పైనుండి వచ్చే ఇన్ఫ్లో లపై ఆధారపడి నీటి విడుదల ఉంటుందన్నారు. ఇటీవలి వర్షాలకు జిల్లాలో సుమారుగా రెండు వేల ఎకరాల్లో నీళ్లు నిలిచాయని వాటిని తొలగించే కార్యక్రమం చేపట్టామన్నారు.నీరు పోయిన తరువాత నష్టం అంచనాలు తెలుస్తాయన్నారు.నార్లు పోసి నష్టపోతే విత్తనాలు ఇస్తామన్నారు. ఈ పాత్రికేయ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఆర్ బాలాజీరావు పాల్గొన్నారు.

# మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదు

## మన్నేరు పరివాహక ప్రాంత ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచన

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, డిసెంబర్ 5)**



కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టుకు ప్రస్తుతం 19 అడుగుల మేర నీరు చేరింది.. ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నీటిమట్టం పెరిగి అధికారులు నీరు కిందకు విడుదల చేసే అవకాశం ఉంది..ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే తెలిపారు. మన్నేరు వాగు ప్రవహించే ఇరువైపుల ఉండే గ్రామప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రిపూట మన్నేరు ప్రవాహ ప్రాంతాలకు ఎవరు వెళ్లరాదని, మన్నేరు ప్రవహించే బ్రిడ్జిలు దాటే ప్రయత్నం చేయరాదని ప్రజలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సూచించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు



**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిసెంబర్ 5)**

శీలంవారిపల్లి గ్రామానికి చెందిన కదిరి వెంకటనరసయ్య లక్ష్మమ్మ ప్లస్2 కళాశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఇరగని చలపతి రావు మనమడు రాకేష్, అమూల్యల వివాహ వేడుక గురువారం హైదరాబాద్‌లోని యస్వియమ్ గ్రాండ్‌లో జరిగింది. ఈ వివాహ వేడుకలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు దంపతులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్‌కేవీ ప్రకాశ రావు,సెక్రటరీ కరస్పాండెంట్ కదిరి పార్థసారథి, కోశాధికారి కదిరి బాలకృష్ణ,రక్షిత ఫార్మా కంపెనీ అధినేత చందన రామేశ్వర రావు, ఇరగని చలపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# జగన్ జేబుదొంగ అని అప్పుడే చెప్పాం

## ఎఫ్ఐఆర్‌లో ఏ1గా ఉండాల్సింది

## విక్రాంత్‌రెడ్డి కాదు జగన్ రెడ్డి, ఆనం వెంకటరమణారెడ్డి

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)**

కేవీ రావును బెదిరించడం వెనుక జగన్ ఉన్నాడని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి ఆరోపించారు. గురువారం ఆయన టిడిపి కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి రూ.2 వేల కోట్ల విలువైన కాకినాడ సెజ్ భూములను రూ.12 కోట్లకు, కాకినాడ సీ పోర్టులో రూ.2,689 కోట్ల విలువైన షేర్లను రూ.494 కోట్లకే కొట్టేసిన వైసీపీ దోపిడీ ముఠా. వారి వెనుక ఉన్న జగన్‌రెడ్డిని వెంటనే అరెస్ట్ చేసి విచారించాలని, వాస్తవాలను బయటపెట్టాలని ఏపీ ఆక్వా కల్చర్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి డిమాండ్ చేశారు.

### అప్పుడు మా మాట ఎవరూ నమ్మలేదు!

జగన్ రెడ్డి జేబుదొంగ అని అనాడే చెప్పాం. మా మాట నాడు ఎవరూ నమ్మలేదు. నేడు ఏకంగా సీఐడీ ఛార్జ్ షీట్ ఓపెన్ చేసింది. కాకినాడ సెజ్ విస్తీర్ణం 8,320 ఎకరాల్లో ఉంది. ఈ సెజ్ పై జగన్ రెడ్డి కళ్లు పడ్డాయి. వైవీ సుబ్బారెడ్డి కొడుకు విక్రాంత్ రెడ్డి, లిక్కర్ స్కాంలో జైల్లో ఉండి వచ్చిన శరత్ రెడ్డి, విజయసాయిరెడ్డిలతో కలిసి బెదిరింపులకు దిగారు. దీంతో కేవీ రావు ఫిర్యాదుపై వారి పేర్లను ఛార్జ్ షీట్ లో పెట్టారు. కత్తులు, గన్నులు పెట్టి నాడు షేర్లు, భూములు కొట్టేసేందుకు కేవీరావును బెదిరించారు.కాకినాడ డీప్ సీ పోర్టును కైవసం చేసుకోవడానికి... శ్రీకాంత్ రెడ్డి, శరత్ రెడ్డిని జగన్ రెడ్డి రంగంలోను దింపి పీకేఎఫ్ శ్రీధరన్ సంతానం అనే ఆడిట్ సంస్థ, క్రోల్ ఇండియా అనే ఆడిట్ సంస్థలతో 28 రోజులు అక్రమ ఆడిట్ చేయించి.. ప్రభుత్వానికి రూ. 1000 కోట్లు కట్టాలని కేవీ రావును బెదిరించారు. ఒకే కంపెనీని ఇద్దరు కన్సెల్టెంట్లతో ఆడిట్ చేసి ఒత్తిడి తెచ్చారు.

### చెన్నై నుంచి తీసుకురావాల్సిన అవసరం ఏంటి?

రూ.1000 కోట్లు కట్టకుంటే కేసులు పెడతామని బెదిరించి సీ పోర్టులో వాటాల బదిలీకి డిమాండ్ చేశారు. లేని పక్షంలో పోర్టును స్వాధీనం చేసుకుంటామని భయపెట్టారు. షిప్పింగ్ ఏజెంట్ లను కూడా భయపెట్టారు. చివరకు కేవీ రావు గొంతు మీద కత్తి పెట్టి 41% శాతం వాటాను కొట్టేశారు. అసలు చెన్నై నుండి ఆడిటర్లు ఇక్కడకు వచ్చి ఆడిట్ చేయడం ఏంటి? ఏపీలో ఆడిటర్ లు లేరా? ప్రభుత్వం ఆడిట్ చేయవచ్చు కదా? ఈ కేసులో ఎఫ్ఐఆర్ లో ఏ1 గా ఉండాల్సింది విక్రాంత్‌రెడ్డి కాదు జగన్ రెడ్డి అని అన్నారు. కర్త, కర్మ, క్రియ అన్ని కూడా జగన్ రెడ్డినే అని తెలిపారు. డీజీపీ, సీఐడీ దీన్ని గుర్తించి జగన్ రెడ్డిని ఏ1 గా నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మాదిగ కులంపై దురుసుగా మాట్లాడిన ఇరువురి పై ఎస్సీ, ఎస్‌టి అట్రాసిటి కేసు నమోదు చేయాలి

## మాచర్ల రూబెన్

## రూరల్ సీఐకి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.

**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 5)**



మాచర్ల పట్టణంలోని, మాచర్ల నియోజిక వర్గ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల చిన విజయకుమార్ (రూబేన్) గురువారం మాచర్ల రూరల్ సీఐ కి మాదిగ కులంపై దురుసుగా మాట్లాడిన ఇరువురిపై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు .మాచర్ల మండలంలో తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న యేసురాజు మాదిగ కులం వాడనుకొని, చెప్పులు శుభ్రం చేయాలని అంటూ, మాదిగ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన ఆవుల వెంకట్రామయ్య పై ఎస్సి, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలని, అదే విధంగా యేసురాజు, యాదవ కులానికి చెందినవాడై, మాదిగ కులం గురించి తక్కువగా మాట్లాడిన యేసురాజు పైనా, ఎస్సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని సీఐ కి వినతిపత్రం అందజేశారు..మాదిగ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఇట్లాంటి కుల వివక్షత చూపించే వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ నమోదు చేయాలని, మంగళవారం లోపు కేసు కట్టకపోతే, రాష్ట్ర రాస్తారోకు చేపడతామని, రిలే నిరాహార దీక్ష చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు చిన విజయకుమార్ (రూబేన్) తెలిపారు.

# కిల్లారి వారి వివాహ వేడుకల్లో దారపనేని



**(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 5)**

కిల్లారి రామకృష్ణ, రాజశేష శ్రీదేవి దంపతుల ఏకైక కుమార్తె చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి రాజహర్షిత, విజయనగరం జిల్లా గరివిడి మండలం దేవాడ గ్రామ వాస్తవ్యులు మహారాజశ్రీ (లేట్) జమ్ము పైడి నాయుడు, పద్మావతి దంపతుల ఏకైకకుమారుడు చిరంజీవి మణికంఠ శ్రీనివాస్ కుమార్ ల వివాహ వేడుకలు విజయవాడలోని బందరు రోడ్డులో గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకల్లో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో కీర్తి ఫైనాన్స్ అధినేత ఏలూరి విజయ చంద్రబాబు కుటుంబ సభ్యులు, ఫైనాన్స్ తిరివీధీ హరికృష్ణ, సంధి రెడ్డి బాబి, మరియురాజ్ కుమార్, శ్రీను, ప్రియాంక, సంపూర్ణ మేడం, లక్ష్మి, షరీఫ్, ఆజాద్, చిరంజీవి విమల్, నవీన్, డ్రైవర్ మస్తాన్, జాజం హరికృష్ణ, కీర్తి ఫైనాన్స్ సహచర మిత్రులు, బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని వధూవరులను అక్షింతలతో ఆశీర్వదించారు.

# అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో వికలాంగుల దినోత్సవ కార్యక్రమం




**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, డిశంబర్ 5)**

మాచర్ల పట్టణంలోని బిఎస్సార్ ఫంక్షన్ హాలు నందు అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సేవాసమితి అధ్యక్షులు షేక్ పాషావలి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులకు మూడు వేల నుండి 6,00 రూపాయల వరకు పెన్షన్ పెంపు చంద్రబాబు గొప్పతనం అని దివ్యాంగుల సమస్యలు గురించి చంద్రబాబునాయుడు త్వరలో ఒక మంచి కార్యక్రమాన్ని తీసుకోబోతున్నారని మా పరిధిలో దివ్యాంగుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. దివ్యాంగులకు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న షేక్ పాషా వలిని అభినందించారు. అలాగే గత తొమ్మిది సంవత్సరాల నుండి దివ్యాంగులకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నటువంటి మాచర్ల పట్టణ ప్రముఖ వైద్యులందరికీ అది తక్కువలో రక్త పరీక్షలు ఎక్స్ రే నిర్వహిస్తున్న ల్యాబ్ యజమానులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు ఇంకా ఈ కార్యక్రమంలో మాచర్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు , టిడిపి సీనియర్ నాయకులు యనమల కేశవరెడ్డి , పలనాడు ప్రతిభ వికాస్ కాలేజీల డైరెక్టర్ పఠాన్ నాగూర్ వలి , తదితరులు ప్రసంగించారూ ఈ కార్యక్రమంలో దివ్యాంగులకు హెల్త్ కార్డులు అందజేయడం జరిగినది . పేద వికలాంగులకు ప్రతిభ జూనియర్ కాలేజీ విద్యార్థులు సేకరించిన బియ్యము , దాతలు ఇచ్చినటువంటి బియ్యము పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం నాయకులను భాష చాకలి ఐలమ్మ, సేవా సమితి అధ్యక్షులు మన్నెం పాండురంగారావు ,జనసేన నాయకులు రామకృష్ణ ,దాతలు వేముల శ్రీనివాసరావు, ఆవుల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. త్యాగరాజ సంగీత కళాశాల ఉపాధ్యాయులు చిన్న లాలు సాహెబ్, ప్రార్థన గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకులు అంజిబాబు, శివశంకర్, మను, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి అధికారుల పై నెల్లూరు కలెక్టర్ వేటు



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

కొడవలూరు మండలం తలమంచిలిలో చేపట్టిన ఉపాధి హామీ పనులు అవినీతిక పాల్పడ్డారని రుజువు కావడంతో ఎంపీడీవో పై చర్యలకు సిఫార్సుతో పాటు ముగ్గురు ఉపాధి సిబ్బందిని కలెక్టర్ ఓ ఆనంద్ గురువారం సస్పెండ్ చేశారు. 2020-23 మధ్య పని చేసిన ఎంపీడీవోలైన సుబ్రహ్మణ్యం, నరసింహారావు, జ్యోతులపై చర్య తీసుకున్నట్లు గురువారం అధికారికంగా ప్రకటించారు. ఏసీ, ఈవో, కంప్యూటర్ ఆపరేటర్‌ను సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

# ప్రతి ఇంట్లో ఆత్మీయత...ఆప్యాయత





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

నెల్లూరు రూరల్ పరిధిలోని 19 డివిజన్ ముత్యాల పాలెం, రామలింగాపురంలో గడపగడపకు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి కార్యక్రమంరెండో రోజు ప్రారంభమైంది.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నారు టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి. ప్రతి ఇంటికి వెళ్లి స్థానిక ప్రజలను పలకరించి వారి సమస్యలను తెలుసుకుంటున్నారుటీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి. నిత్యం ప్రజల కోసం ప్రజల్లోనే ఉంటాననిటీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డితెలిపారు.నెల్లూరు రూరల్ ప్రజలు గత ఎన్నికల్లో 35 వేల భారీ మెజారిటీని కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డికి అందించారు. దీంతో మరింత బాధ్యత పెరిగిందని ఆయన తెలిపారు.

# అపర భగీరథుడు ఎమ్మెల్యే సోమిరెడ్డి

## సోమిరెడ్డి చొరవతో చెరువు అభివృద్ధి పనులు





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

సర్వేపల్లి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి చొరవతో గ్రామాల్లో అభివృద్ధి పనులు చురుగ్గా సాగుతున్నాయి.చెరువులు, సాగునీటి కాలువల అభివృద్ధి పనులను చేపడుతూ రైతులకు అండగా నిలుస్తున్నారుఅపర భగీరథుడు సోమిరెడ్డి . మండలంలోని కొలనుకుదురు చెరువు తూము దెబ్బతినడంతో టిడిపి నాయకుల ఆధ్వర్యంలో సోమిరెడ్డి చొరవుతో, టిడిపి సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచనల మేరకు యుద్ధ ప్రాతిపదికన 500 ఇసుక బస్తాలను తూముకు అడ్డుగా వేసి చెరువు పతిష్టతకు చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో కసిరెడ్డి సునీల్ రెడ్డి, గారి బత్తల సునీల్ కుమార్ రెడ్డి, పోతిరెడ్డి నిఖిల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)

జిల్లాలో రెవెన్యూ సదస్సులను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశపు మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణతో కలసి మండల ప్రత్యేక అధికారులతో సమావేశమయ్యారు. ఈ నెల 6 నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహణకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ఈ నెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహించేందుకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందన్నారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించేందుకు షెడ్యూల్‌ను సిద్ధంచేయడంతో పాటు షెడ్యూలు ప్రకారం రెవెన్యూ సదస్సులు జరుగుచున్నాయా లేదా మండల ప్రత్యేక అధికారులు ప్రతి రోజు మానిటరింగ్ చేయాలన్నారు. ఎ రోజు ఎ గ్రామంలో రెవెన్యూ సదస్సు జరుగుతుందో కచ్చితంగా గ్రామ ప్రజలకు తెలిసేలా గ్రామా స్థాయిలో విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టడంతో పాటు సంబంధిత గ్రామస్తులకు ముందస్తుగా సమాచారం అందివ్వాలన్నారు. ప్రతి మండల పరిధిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించే స్థలం తేదీ తో కూడిన షెడ్యూల్ ను టాం-టాం ద్వారా మరియు కరపత్రాలుగా ముద్రించి ప్రజలకు పంపిణీ చేసి విస్తృత అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏ రోజు, ఏ గ్రామంలో రెవెన్యూ సదస్సు జరిగింది, అందులో ఎన్ని అర్జీలు వచ్చాయి, సత్వరం ఎన్ని అర్జీలు పరిష్కరించారు తదితర వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసేలా చూడాలని కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, ఈ నెల 6 తేదీ నుండి జరగనున్న రెవిన్యూ సదస్సులకు సంబంధించి షెడ్యూలు, ప్రచారం, అవగాహన కార్యక్రమాలు, ఏర్పాట్లు, నిర్వహణ తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తూ ఏర్పాట్ల పై మండల ప్రత్యేక అధికారులతో సమీక్షిస్తూ తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీఓ లక్ష్మి ప్రసన్న, మండల ప్రత్యేక అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

## సమస్య పరిష్కారం అయ్యేవరకు రోడ్డుపైనే ఖాళీ బిందెలతో కూర్చున్న మహిళలు నీటి బోరుని రిపేర్ చేసి సమస్యను పరిష్కరించిన పంచాయతీ సెక్రెటరీ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, డిశంబర్ 5)

ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండల కేంద్రంలోని తాగునీటి కోసం మహిళలు రోడ్డెక్కారు. ఖాళీ బిందెలు, పెద్ద పెద్ద డ్రమ్ములతో వినుకొండ రోడ్డులోని బీసీ కాలనీ(అంజనాపురం కాలనీ) మహిళలు ఆందోళనకు దిగారు. త్రాగునీరందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండాకాలంలో తప్ప వాన కాలంలో ఏనాడు నీళ్లకోసం ఇక్కట్లు పడలేదని అన్నారు. రోడ్డుపై అడ్డంగా బైఠాయించడంతో ఇరువైపులా రాకపోకలు నిలిచిపోయాయి.విషయం తెలుసుకుని వెంటనే స్పందించి పంచాయితీ కార్యదర్శి ఎలక శ్రీనివాసులు సమస్యను గుర్తించి వారికి సమీపంలో ఉన్న మోటర్ ని రిపేర్ చేపించి నీళ్లు వచ్చేలా చేశారు. మరల సమస్య ఏర్పడితే ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తాము అని మహిళలకి చెప్పడంతో ఆందోళన విరమించారు.





# బెంగుళూరులో ఘనంగా గంగసాని జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, పామూరు, డిశంబర్ 5)

వైసిపి పామూరు మండల కన్వీనర్, పామూరు ఎంపీపీ (గంగసాని లక్ష్మి) హుస్సేన్‌రెడ్డి జన్మదిన వేడుకలు బెంగళూరులోని తన నివాసంలో సుమారు 100 మంది అభిమానుల మధ్య వైభవంగా నిర్వహించారు. గంగసాని జన్మదిన వేడుకలు సందర్భంగా పామూరు మండలంలోని పలువురు ఆయన అభిమానులు వైసీపీ నాయకులు బెంగళూరు వెళ్లి ఆయనకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వేడుకలో పాల్గొనడం జరిగింది. వందలాదిమంది ఫోన్ ద్వారా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామూరు మండలం నుంచి పలువురు అభిమానులు మిత్రులు బెంగళూరుకు వచ్చి తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలపడం ఎప్పటికీ మరువనని వారందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు అన్నారు. గంగసాని హుస్సేన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బుర్ర మధుసూదన్ యాదవ్, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ బుర్ర మధుసూదన్ యాదవ్, గంగసాని నివాసంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం,పామూరు మండలం నుంచి పలువురు వైసిపి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.




# దేశంలో అంతరించిపోతున్న వన్యప్రాణుల పరిరక్షణపై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)



దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లో అంతరించి పోతున్న వన్యప్రాణుల, అరణ్యాల రక్షణ మరయు వాటి నివాసాల పునరుద్ధరణ, ప్రజల పోకడలు, వేట వ్యతిరేక ప్రయత్నాలు - పరిరక్షణపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాలు, నిధులు, అక్రమ వ్యాపారం పై చర్యల గురించి ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ప్రశ్నించారు. ఆయన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ, అడవులు, వాతావరణ మార్పుల శాఖ సహాయక మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ సమాధానమిస్తూ వన్యప్రాణుల రక్షణ చట్టం 1972 క్రింద అంతరించిపోతున్న వన్యప్రాణుల రక్షణ, పరిరక్షణకు జాతీయ ప్రకృతి ఉద్యానవనాలు, అభయారణ్యాలు మరయు పరిరక్షణ కేంద్రాలు మొదలగు రక్షిత ప్రాంతాలను ప్రభుత్వం సృష్టిస్తుందని, పర్యావరణ చట్టం 1986 క్రింద రక్షిత ప్రాంతాల చుట్టూ సున్నిత ప్రాంతాల ఏర్పాటు చేయడం, అంతరించిపోతున్న అరుదైన వన్యప్రాణులకు అత్యధిక రక్షణ కల్పించుటకు పలు కార్యక్రమాలు నిర్వహణకు రాష్ట్రాలకు ఆర్థికసహాయాన్ని కేంద్రం అందిస్తుందని తెలిపారు. ఒంగోలు. 2024-25 వరకు ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి, కర్నూలు, గుంటూరు, చిత్తూరు జిల్లాలలో అంతరించిపోతున్న 18 జాతుల వేట ,అక్రమ వ్యాపారం జరిగిందని, దేశం మొత్తంలో 3,682 పులులు వుండగా, ఆంధ్రప్రదేశ్‌లో 63 వున్నాయని, దేశం మొత్తంలో 13,874 చిరుత పులులు వుండగా, ఆంధ్రప్రదేశ్ లో 569 వున్నాయని తెలిపారు. వీటితో పాటు ఏనుగుల రక్షణకు గత 5 సంవత్సరాలలో దేశం మొత్తంలో కేంద్ర పథకాల క్రింద రూ. 865 కోట్లు నిధులు విడుదల చేయబడగా, ఆంధ్రప్రదేశ్ కు రూ. 10.50 కోట్లు విడుదలయ్యాయని కేంద్ర మంత్రి తెలిపారు. అంతర్జాతీయ వాణిధ్యం, వలస జాతుల పరిరక్షణ, అంతర్జాతీయ తిమింగల కమిషన్, ప్రపంచ వారసత్వ సమావేశాలలో భారతదేశం భాగస్వామిగా వుండి జంతు, వృక్ష, జాలాల పరిరక్షణ, పర్యావరణ సౌకర్యాల ఏర్పాట్లు చూస్తుందని కేంద్ర మంత్రి తెలిపారు.

# చినుకు పడితే ఇదే మన సుందరమైన ఒంగోలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో ఒంగోలు నగరంలో కురుస్తున్న వర్షాలకు ప్రజలు,వాహనదారులు వివిధ పనులపై వెళ్లే వాళ్లకు ఇబ్బందులు పడ్డారు.కురుస్తున్న వర్షానికి రోడ్ల పై అక్కడ అక్కడ వర్షపు నీరు నిలిచింది.బస్టాండ్ వద్ద వర్షపు నీరు ఉండడంతో వాహ నదారులు ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొన్నారు.













## అంతర్జాతీయ సేవా దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

నెహ్రూ యువ కేంద్ర నెల్లూరు వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ సేవా దినోత్సవం నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో నిర్వహించారు. అంతర్జాతీయ సేవా దినోత్సవంలో భాగంగా ఉత్తమ సేవలు అందించిన 30 మంది స్వచ్ఛంద సేవా సంస్థలకు యువజన సంఘాలకు మహిళా సంఘాలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని కలిగి ఉండాలని సమాజ అభివృద్ధికి స్వచ్ఛంద సేవకులు అవసరమని ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథాన్ని కలిగి ఉండాలని సేవా భావం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సెట్నాల్ సీఈవో శ్రీనివాసులు, మహమ్మద్ గయాజ్ పాల్గొన్నారు.





## శిథిలావస్థలో సంక్షేమ హాస్టల్స్

### దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, డిశంబర్ 5)

శిథిలావస్థలో జిల్లాలోని సంక్షేమ హాస్టల్స్ ఉన్నాయని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సంక్షేమ హాస్టల్స్ జిల్లాలో 75 ఉంటే అందులో 50వరకు శిదిలావస్థలో ఉన్నాయన్నారు. కిటికీలు, ఫ్యాన్లు, తలుపులు సక్రమంగా లేక దోమలతోటి విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఇటీవల పడిన వర్షాలకు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం 5 సంవత్సరాలు నిర్లక్ష్యం చేసారని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం కూడా అదే దారిలో ఉందని తెలిపారు. ఈవిధంగా ఉండటం వలన విద్యార్థులు చదువుకోవడానికి ఇష్టపడటం లేదన్నారు. హాస్టల్స్ సౌకర్యాలు లేక , సిబ్బంది సక్రమంగా వ్యవహరించక పోవడంతో సంక్షేమ హాస్టల్స్ సంక్షోభంలో ఉన్నాయన్నారు. బాలికల హాస్టల్స్ సక్రమంగా లేవన్నారు. గ్రామీణ ప్రాంతాలలో హాస్టల్స్ ఎత్తివేసారన్నారు. డబ్బు ఉన్నవారు రెసిడెన్షియల్స్‌లో చదువుకుంటున్నారని తెలిపారు. డబ్బు లేని వారు ఇంటికి పోతున్నారని తెలిపారు. ఆడపిల్లలను ఉపాధి కార్మికులుగా ప్రభుత్వాలు తయారు చేసాయని తెలిపారు. కాబట్టి 50 హాస్టల్స్‌లో కరెంట్ వైర్లు సక్రమంగా విద్యుత్ షాక్‌లు కొడుతున్నాయన్నారు. కాబట్టి తక్షణమే హాస్టల్స్ మరమ్మత్తులు చేపట్టాలని తెలిపారు. ఫ్యాన్లు, కిటికీలు, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు. సోమవారం జరిగే గ్రీవెన్స్‌డేలో కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్ళుతామని తెలిపారు. జిల్లా మొత్తం హాస్టల్స్ దుస్థితి కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తామన్నారు. అధికారులు పట్టించుకోక పోతే ఉద్యమ బాట పడుతామన్నారు.



## మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌ల పై వీడియోకాన్ఫరెన్స్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 5)

ఈ నెల ఏడో తేదీ నుంచి నిర్వహించనున్న మెగా పేరెంట్ టీచర్స్ మీటింగ్‌లపై గురువారం ఉదయం సచివాలయం నుండి స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ కోన శశిధర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మెగా పేరెంట్ టీచర్స్ కార్యక్రమం నిర్వహణపై స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రెటరీ కోన శశిధర్ పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేలా తమ వంతు సహకారం అందించాలని ఆయన అధికారులను కోరారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, క్యాంపు కార్యాలయం నుండి జిల్లా విద్యాశాఖ అధికారి కిరణ్ కుమార్‌తో కలిసి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న నేతలు

### వధువుని ఆశీర్వదించిన ఎమ్మెల్యే కొండయ్య, కరణం వెంకటేష్



(షణ్ముఖ వెలుగు, వేటపాలెం, డిశంబర్ 5)

సీనియర్ జర్నలిస్టు నాయుడు నాగార్జునరెడ్డి సోదరుడు కార్టూనిస్ట్ యన్ రాజశేఖర్ రెడ్డి జేష్టపుత్రిక భవిత వివాహ నేపథ్యంలో గురువారం ఉదయం నాయుడు సూర్యచంద్రారెడ్డి నివాసంలో జరిగిన వేడుకల్లో చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, వైఎస్ఆర్సిపి చీరాల ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు, జాతీయ చేనేత నాయకులు డాక్టర్ మాచర్ల మోహన్రావు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ బిఆర్ఎన్ ఠాగూర్, కామాక్షి కేర్ హాస్పిటల్ ఎండి తాడివలస దేవరాజు హాజరై నూతన వధువును వధువును ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కేవీ, బత్తుల అనిల్, కే. అరుణ్, వివిధ పార్టీల నాయకులు పోతురాజు, కౌతారపు జనార్ధన్, బొడ్డు సుబ్బారావు, బాలకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

## రెవెన్యూ సదస్సును సద్వినియోగం చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిశంబర్ 5)

మండలంలోని పంచాయతీల్లో ఈనెల 6నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్‌దిలీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో రెవెన్యూ సదస్సులో అందజేయాలని ప్రజలకు తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సును ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## 19 పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, డిశంబర్ 5)

మండలంలోని 19 పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శైలేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రజలు సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో రెవెన్యూ సదస్సులో అందజేయాలని ప్రజలకు తెలిపారు. ఈ రెవెన్యూ శాఖ సంఘం ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.


On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com